మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 13 మార్చి 2025 పేజీలు 8

# అక్రమ ఒండ్రు మట్టి తరలింపు జోరాయా..!

# అడిగేటోళ్లు లేరాయా..!

- పగలు రాత్రి తేడా లేకుండా ఒండ్రు మట్టి తరలింపు
- మట్టితో సొమ్ము చేసుకుంటున్న ఇటుక బట్టిల వ్యాపారులు
- అనుమతులు లేవు అడిగేటోళ్లు లేరు,ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండి
- మామూలు మత్తులో రెవెన్యూ ,పోలీస్ ,మైనింగ్ అధికారులు
- ఒండ్రు మట్టి,ఇసుక అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ కృష్ణ మండలం



**కృష్ణ మేజర్ న్యూస్ :** చెరువుల్లో అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్నది. అనుమతులేవాయా,అడిగేటోళ్లు లేరాయా చేరువులో ఉన్న సారవంతమైన ఒండ్రు మట్టి అక్రమంగా తవ్వేస్తున్నారు. ఇలా అక్రమార్కులు మట్టి వ్యాపారంతో కాసుల వర్షం కురిపిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు.ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండి పడుతోంది. కర్ణాటక సరిహద్దున ఒండ్రు మట్టి,ఇసుక అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ కృష్ణ మండలం అని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని చెరువు నుంచి రాత్రి పగలు తేడా లేకుండా ఒండ్రు మట్టిని టిప్పర్ల ద్వారా పెద్ద మొత్తంలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కర్ణాటక యాద్గిర్ 150 జాతీయ రహదారికి ఇరువైపులా పుట్ట గొడుగులా ఇటుక బట్టిలు వెలిశాయి. బుధవారం పట్ట పగలు చెరువు నుంచి ఇట్టుక బట్టిలకు ఒండ్రు మట్టిని పదుల సంఖ్యలో టిప్పర్ల తో తరలించి పెద్ద ఎత్తున డంపు చేసుకుంటున్నారు. ఏ అధికారి అటు వైపు కన్నెత్తి చూసే నాథుడే లేరని మండల రైతులు,ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు మాములు మత్తులో పడి చోద్యం చూస్తున్నారే తప్ప అడిగేటోళ్లు లేరని, దీని అదునుగా భావించిన కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు మూడు పూవ్వులు, ఆరు కాయలుగా తమ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ మట్టి ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోయాయని మండల ప్రజలు వాపోతున్నారు. పంట పొలాలకు ఉపయోగపడే సారవంతమైన చెరువు మట్టిని అక్రమంగా తరలించడం పట్ల సంబంధిత గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి నిర్లక్ష్య వైఖరి అధికారులపై చర్యలు తీసుకోని అక్రమ ఒండ్రు మట్టి తరలింపుకు అడ్డుకట్ట వెయ్యాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై మండల తహశీల్దార్ బి.వెంకటేష్ ను మేజర్ న్యూస్ ఫోన్ ద్వారా వివరణ కోరగా స్పందించలేదు. దీని బట్టి చుస్తుంటే సదరు అధికారి ఇసుక,ఒండ్రు మట్టి విషయంలో ఎమైనా మాములు అందుతున్నాయ అనే అనుమానాలు కూడా మండల ప్రజలు నుండి బలంగా వినిపిస్తున్నాయి.

# ఎస్ఎల్ బిసి టన్నెల్‌లో మృతి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలింపు

- ప్రభుత్వం అందించిన రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా భార్యకి అందజేత
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్






**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద జరిగిన ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన రాబిన్స్ ఇండియా కంపెనీలో ఎరెక్టర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పంజాబ్‌కు చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని అతని స్వగ్రామానికి తరలించి, భార్య రజ్వీందర్ కౌర్‌కు అప్పగించినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు గురుప్రీత్ సింగ్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు

# యువకులు బాధ్యతాయుతంగా ఎదగాలి జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** బుధవారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రః మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి “యువ ఉత్సవ్-2025” కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవితవ్యం యువత చేతుల్లో ఉందని యువకులు తమకు ఆసక్తి గల రంగాన్ని ఎంచుకొని అందులో గొప్పగా రాణించాలని సూచించారు.ఎక్కడా లేని యువశక్తి మనదేశంలో ఉందని వారు సరైన మార్గం ఎంచుకుంటే ప్రపంచంలో మనకు తిరుగులేదని ఆయన పేర్కొన్నారు .అంతేగాక తల్లిదండ్రులను, గురువులను, సాటివారిని గౌరవించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే విదంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సైన్స్-మేళాను ఎస్పీ నిశితంగా పరిశీలించారు.చక్కటి ఎగ్జిబిట్స్ ను తయారు చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం యువ ఉత్సవ్‌లో భాగంగా 15-29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులకు నిర్వహించిన కవిత్వం,చిత్రలేఖనం, సైన్స్-మేళా మరియు ఉపన్యాసం వంటి వివిధ రకాల పోటీలలో పాల్గొని ప్రతిభా కనబరిచిన వారికి ఎస్పీ ప్రశంసా పత్రాలు మెమోంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రః మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ కోటనాయక్ , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్ , జిల్లా సైన్స్ అధికారి శ్రీనువాస్, డివైఎస్‌వో సుదీర్ రెడ్డి , రెడ్‌క్రాస్ సొసైటీ రాజేందర్ , తెలుగు అధ్యాపకుడు ఎజ్జు మల్లయ్య నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు అరవింద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్నెహ్రూ యువకేంద్రః ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రాజేందర్‌గౌడ్,అనిల్‌కుమార్ గౌడ్ గారు తదితరులతో పాటు జిల్లాలోని వివిధ పాఠశాలల, కళశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళ సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుండి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీవోలు, తహసిల్దార్ లుగా విధులను నిర్వహిస్తున్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడుతోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు, వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ, తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని అన్నారు. మహిళలు, గర్భిణి స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నాను. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని, సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరాగాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందుకు సాగుతారని అన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు, మహిళ ఉద్యోగినులకు,

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
13 మార్చి 2025

## ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్‌గా రేనివట్ల యువకుడు



**మద్దూరు మేజర్ న్యూస్:** మండలంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రేణివట్లకు చెందిన ఎండి వాహిద్ ఏనుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు ప్రభుత్వ. పాఠశాలలో చదువు కొని. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతి లోఇంటర్మీ డియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రిక్రూట్మెంట్ లో ఏను గొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో ఎన్నిక పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

## ముస్లిం స్మశాన వాటిక పహరి గోడ నిర్మాణ భూమి పూజ

### - కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో ఈరోజు ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో అన్ని వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేయడమే ధ్యేయంగా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమూద్ ఖురేషి. మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్.మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.గ్రామ ప్రజలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు వేపూరి సోమన్నకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ప్రజా గాయకుడు వేపూరి సోమన్న కల్వకుర్తి మీదుగా హైదరాబాదు బయలుదేరుతున్న సందర్భంగా బుధవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ఆమె ఛాంబర్ లో వేపూరి సోమన్న ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జక్కుల చిన్న జంగయ్య యాదవ్, నారకట్ల రమేష్, ఆలేటి నారాయణ, తిరుపతయ్య, సుధీర్ తదితరులు ఉన్నారు.

## నేను చదివిన పాఠశాలలో సాయం చేస్తున్న : గిరి గౌడ్



**రాజాపూర్ మేజర్ న్యూస్.** తిరుమలాపూర్ లో ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్ సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,నేను చదివిన పాఠశాలకు చిన్న సహాయం అన్నారు.టి.గిరిగౌడ్,యువకులు,విద్యాధికారులు,విద్యార్థులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు హిమబిందు, సుజాత ను ఎంఈఓ అనిల్ గౌడ్, జిహెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతి మంజుల.రాధిక. నరసింహులు ఆయా గ్రామాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రజలలో చైతన్యం కల్పిస్తున్న పోలీసు సురక్ష కళాబృందం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్.పి జానకి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో"మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఐ విక్రమ్ ఆధ్వర్యంలో"సురక్ష పోలీసు కళాబృందం"మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం,షి టీం"సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి,విలువలతో కూడిన జీవనవిధానం అలవర్చుకోవాలని,సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు,గిఫ్ట్ లు వచ్చాయని,లక్కీ డ్రా,ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు,వస్తువులు దొరుకుతాయని మోసం చేస్తున్నారని,అపరిచిత వ్యక్తులు నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లను నమ్మరాదని,ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని,ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360కి,సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని,గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమ రవాణా,వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని,మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని,కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను,విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని,మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని,బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని,ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని,ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098కు ఫోన్ చేయాలని,యువత సామాజిక మాధ్యమాలు,మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని,మైనర్లు,లైసెన్సు లేనివారు,మద్యం తాగినవారు వాహనం నడిపకూడదని,రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని,మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను ,యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని,గ్రామ ప్రజలకు కులం కుశంగా సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో మండల పోలీసు స్టేషన్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు రాములు,జగదీష్,శ్రీనివాస్,శివరాములు,ఎహెచ్టీయు సభ్యుడు వరప్రసాద్,షి టీం సభ్యుడు రఘువరన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా హోలీ చేసుకుందాం



**కోస్గి మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణలోభాగంగా హోలీ పండుగను పర్యావరణహితంగా జరుపుకుందామని యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయకర్త వార్ల మల్లేశం సూచించారు.బుధవారం పాఠశాల విద్యాశాఖ మరియు హరితవిప్లవ మండలి సంయుక్తంగా అమలు చేస్తున్న యువ పుడమి నాయకుల కార్యక్రమంలో భాగంగా కోస్గి మండలం మీర్జా పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుకు హోలీ పండుగలో సహజ రంగుల ఆవశ్యకత.. అనే అంశంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో లభించే రసాయన రంగులు ఎంతో ప్రమాదకరమని వాటి గాడత పెంపు తో పాటు ఆకర్షణీయ మెరుపు కోసం అనేక విషపూరిత రసాయనాలు కలుపుతారని గుర్తు చేశారు. ఇలాంటి రంగులు సంతోషకర వేడుకల్లో ఉపయోగించడం వల్ల చర్మ, కంటి, సంబంధ వ్యాధులతో పాటు అనేక రకాల అనారోగ్య పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు. నీటి వృధాతో పాటు జల వనరులు కలుషితమవుతాయని ఇతర జీవ జీవ జంతు జాలానికి కూడా ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. వీటికి బదులుగా అతి తక్కువ ఖర్చుతో సహజసిద్ధంగా ఇంటి వద్ద ఆరోగ్యకర రంగులు తయారు చేసుకోవచ్చని సూచించారు. ఇందులో భాగంగా పాలకూర ఆకులతో ఆకుపచ్చ రంగు, బీట్రూట్ టమోటో వంటి వాటితో వివిధ ఎరుపు రంగుల తయారీ విధానాలు విద్యార్థులకు వివరించారు. పసుపు, కుంకుమలతో పాటు బంతి, చామంతి, మందారం, గులాబీ, పువ్వులతో రంగులు తయారు చేసే విధానం వివరించారు. మోదుగ పువ్వులతో సాంప్రదాయ బద్ధంగా తయారు చేసే రంగును విద్యార్థుల స్వయంగా తయారు చేశారు.విద్యార్థులు బీట్రూట్ తో తయారుచేసిన రంగు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇలాంటి రంగుల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆరోగ్యప్రదంగా వీటితో వేడుకలు జరుపుకోవడం వల్ల జల వనరుల కాలుష్యం, నీటి వృధాలను అరికట్టవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సహజ రంగులతో హోలీ వేడుకలు పర్యావరణ హితంగా జరుపుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయుడు సిద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లా జడ్జి పై హైకోర్టు చీఫ్ జస్టిస్ కు ఫిర్యాదు

### 5వ రోజు కొనసాగిన న్యాయవాదుల వీధుల బహిష్కరణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫి పై చర్యలు తీసుకోవాలని పేట బార్ అసోసయేషన్ తరపున హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కు ఫిర్యాదు చేశారు. నారాయణపేట జిల్లా జడ్జి న్యాయవాదుల పట్ల అనుచి తంగా ప్రవర్తిస్తూ కించప రుస్తున్నారని ,కోర్టులో సిబ్బంది నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డా రని,కోర్టు సామాగ్రి కొనుగోలులో అవినీతికి పాల్పడ్డారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.కాగా జిల్లా జడ్జి వైఖరిని నిరసిస్తూ బుధ వారం 5వ రోజు బార్ అసోసి యేషన్ అధ్వర్యంలో న్యాయ వాదులు జిల్లా కోర్టు విధుల ను బహిష్కరిం చారు.జిల్లా జడ్జి రఫీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని క్రమశిక్షణ రహితం గా క్లైంట్ లను,న్యాయ వాదులను కించపరు స్తున్నారని అందుకు నిరసనగా విధులు బహిష్కరించాలని వీధుల బహిష్కరణ బార్ అసోసియేషన్ అధ్వర్యంలో గత 5 రోజులుగా నిర్వహిస్తు న్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,అసోసి యేషన్ సభ్యులు తెలిపారు.జిల్లా జడ్జి వ్యవహా రంపై చర్యలు తీసుకోవాలని అంతవరకు పోరాటం చేస్తా మని అన్నారు.ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిచెన్నారెడ్డి,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, కార్యదర్శి భీమ్ రెడ్డి ,న్యాయవాదులు రఘువీర్ యాద వ్,సీతా రామారా వు,సలీం, అమిరొద్దిన్,మల్లికార్జున్,సతీష్,మదన్,కూర్మన్న గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, న్యాయ వాదులు పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకి బోయలు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రం లోని వాల్మీకి భవనం లో బుధవారం రోజు మండల అధ్యక్షుడు కావలి అయ్యన్నఅధ్యక్షతన కృతజ్ఞత సభ నిర్వహించారు.కావాలి అయ్యన్న మాట్లాడుతూ మంగళవారం జరిగిన పార్లమెంట్ సభలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ తెలంగాలోని మహబూబ్ నగర్ లో 5 లక్షల వాల్మీకి లు ఉన్నారు,వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆమె తెలిపారు. అదేవిధంగా వాల్మీకులకు చేతి వృత్తుల ఉపాధి లేదని, అందుకు ఎస్టి జాబితాలో చేర్చాలని పార్లమెంటులో గలమెత్తిన డీకే అరుణమ్మకు నర్వ మండల సంఘం తరపున అందరూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నరసింహ,జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నిరాజ్ కుమార్,బీసీ మండల సంఘం అధ్యక్షుడు సుదీర్,మండల ప్రధాన కార్యదర్శి ముమ్మాలి రాములు, ఆర్ నరసింహులు వివిధ గ్రామాల వాల్మీకి బోయలు అధిక సంఖ్యలో పాల్గొని డీకే అరుణమ్మకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### - సిపిఎం పార్టీ మండల నాయకులు సిటికెల సైదులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండలం పరిధిలోని బొప్పల్లి గ్రామంలో బుధవారము గ్రామంలో అనేక సమస్యలపై అనేక విషయాలు గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. సిపిఎం పార్టీ మండల నాయకులు సిటికెల సైదులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవటానికి సిద్ధపడే అర్హులైన వారందరికీ కేటాయించాలని డిమాండ్ చేసారు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పాలకులు కంటి తుడుపు చర్యగా ఉండకూడదని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ల పేరుతో గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ఏఒక్క గ్రామంలో కూడా కట్టలేదని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రస్తుతం ఇచ్చే ఐదు లక్షలు గతంలో ఇచ్చిన లక్ష రూపాయల కంటే ఎక్కువ ఏమీ కాదని అందుకని గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించి న్యాయబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా వికలాంగులకు వృద్దులకు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు పార్టీ శాఖ కార్యదర్శి కొంగరి కాషాన్న అల్వాలా కృష్ణయ్య చాకలి నిరంజన్ కప్పు కృషన్నయ్య బోయ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో మార్పులు అవసరము.

### విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



**వంగూరు మేజర్ న్యూస్.** విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను విద్యా కమిషన్ సభ్యులతో కలిసి సందర్శించి రాష్ట్రంలో విద్యా విధానంలో తీసుకురావాల్సిన సంస్కరణల గురించి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మండల విద్యాధికారి మురళీ మోహనాచర్యతో పాటు ప్రధానోపాధ్యా యులతో చర్చించడం జరిగింది. చర్చలో భాగంగా ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న వసతులతో పాటు మరిన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కావలసిన బోధనా సిబ్బందిని నియమించాలని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బడి మానేసిన విద్యార్థులు బడికి రప్పించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని వీటితోపాటు ఉపాధ్యాయులలో కూడా విధుల పట్ల అంకుటిత భావన కలిగి పని చేయాల్సిన అవసరం ఉందని పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రమంతటా విద్యావ్యవస్థలో తీసుకు రావలసిన సంస్కరణలలో భాగంగా రావాల్సిన చేయాల్సిన మార్పుల కోసం తీసుకున్న సూచనలు సలహాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు.

## యూనియన్ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం



**మల్దకల్ మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సంఘ సభ్యులకు రూ.1 కోటి10 లక్షల చెక్కును అందజేశారు.అనంతరం వారు శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయంలో అర్చన నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గంగాధరం, ఎల్ డి ఎం అయ్యపు రెడ్డి, స్టాఫ్ నాగేంద్రబాబు శివశంకర్ ఆశన్న అచ్యుత్ పరశురాముడు రఘు ఉద్యోగి నాగరాజు, పట్వారి అరవిందరావు, దీరెంద్ర దాస్, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ హామీ నిలబెట్టుకోవాలి

### మాల సంఘాల జేఏసీ నాయకులు బండి రమాకాంత్

**పాలమూరు మేజర్ న్యూస్:** చేవెళ్ల డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఎస్సీ రిజర్వేషన్ ను 20 శాతానికి పెంచాలని మాల సంఘాల జేఏసీ నాయకులు బండి రమాకాంత్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ నివేదిక అ శాస్త్రీయంగా తప్పుల తడకగా రూపొందించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ నివేదికను వెనక్కి తీసుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కలను తెలంగాణ రాష్ట్రానికి వర్తింప చేయొద్దని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మాలలు తక్కువగా లబ్ధి పొందారని గ్రూప్ 2లో చేర్చి ఆరు శాతం రిజర్వేషన్లు పెంచాలని, నాది ఆంధ్ర కులాలను తెలంగాణ గెజిట్ నుండి తొలగించాలని, ఎస్సీ వర్గీకరణ పై హై కమిషన్ నియమించాలని, 59 ఎస్సీ కులాలకు సమన్యాయం చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

# పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మొదటి విడతగా 23 మంది విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలను స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంతోష్ కంటి అద్దాలను పంపిణీ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుకుంటున్నా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 1784 ముందు విద్యార్థులు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 361 మంది విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు మొదటి విడతగా కంటి అద్దాలను పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆర్ బి ఎస్ కె పథకం కింద విద్యార్థులకు కంటి సమస్యలు, అనిమియా ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యనిపులతో గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యా కోసం జిల్లాలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతి మండలంలో పదవ తరగతి అనంతరం ఇంటర్, డిగ్రీ విద్యతో పాటు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాపరంగా వెనుకబడిన గట్టు కేటి దొడ్డి మండలాల నుండి 9 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం జరిగిందని, ఒక విద్యార్థికి గద్వాల మెడికల్ కళాశాలలోనే సీట్ లభించింది అని అన్నారు. విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు సరిపోవడం లేదని ఒక విద్యార్థి జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం మరియు ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుండి నిధులు కేటాయించి మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలు బాగా రాసి 10 జి పి ఏ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో వైద్యాధికారులతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కేటి దొడ్డి మండలంలో 25 ఎకరాల స్థలంలో 200 కోట్లతో గురుకుల పాఠశాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కృషితో జిల్లాలోని అన్ని మండలాలలో 40 శాతం విద్యను అభివృద్ధి పరచడం జరిగిందని, ఇందులో భాగంగా గట్టు మండలంలోని 9 మంది విద్యార్థులు మెడిసిన్ కు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాలతో పాటు ప్యారా మెడికల్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి విద్యను అందించేందుకు ప్రోత్సహించి పాఠశాలలకు పంపాలని కోరారు. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల తప్ప అన్ని రకాల కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత విద్యకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల జిల్లాలోని అన్ని సదుపాయాలతో ఉన్నత విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి ద్రోహి రేవంత్ రెడ్డి సర్కార్

### -పియులో 2వ రోజు కొనసాగుతున్న మాదిగ విద్యార్థుల నిరవధిక దీక్ష -ఎంఎస్ఎఫ్



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ పాలమూరు యూనివర్సిటీ మెన్ గేట్ దగ్గర రిలే నిరవధిక దీక్షలను ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ,మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటికాడి ముద్దను దూరం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అని అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలకు,మాలల వత్తిల్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ లేకుండా ఉద్యోగ భర్తీ చేయడం వల్ల డీఎస్సీ ఫలితాలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది నేడు గ్రూప్స్ మిగతా ఉద్యోగాలలో కూడా వర్గీకరణ లేని ఫలితాలతో అన్యాయం జరుగుతుందని ఉద్యోగాలు భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగిన మాదిగ జాతికి అందే ఫలితం శూన్యం అవుతుందని తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వర్గీకరణ చట్టంఅయ్యేంతవరకు మా నిరసనను ఆపేది లేదని హెచ్చరించారు.మాదిగలకు ద్రోహం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. రెండవ రోజు నిరవధిక దీక్షను బోటనీ డిపార్ట్మెంట్ ఎచ్ ఓ డి డాక్టర్.పుష్పలత ఎం ఎస్ డబ్లు ఫ్యాకల్టీ డాక్టర్.మాధురి ,ఎం ఎస్ ఎఫ్ నాయకులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. బుధవారం దీక్షను పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్. భూమయ్య, నాన్‌టీచింగ్ అసోసియేషన్ యూనివర్సిటీ అధ్యక్షులు రామ్మోహన్ జీ ,విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ మాదిగ ఎంఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు,మీసాల గణేష్ మాదిగపాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు, నాగేందర్ మాదిగ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సభ్యులు,మరియు మాదిగ విద్యార్థులు చంద్రిక మాదిగ,మమత మాదిగ, ప్రవళిక మాదిగ,ఆంజనేయులు మాదిగ, వంశి మాదిగ,రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి- పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ ,వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో మాట్లాడుతు విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13 శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు, గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యురాలు సౌమ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి శివ ప్రసాద్, వరుణ్,సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
13 మార్చి 2025

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న బ్యాంక్ అధికారి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆది శిలా క్షేత్రం మల్ధకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అధికారి సత్యనారాయణ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవాలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి, పట్వారి అరవిందరావు వారికి దేవాలయ విశిష్టతను వివరించి స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గంగాధరం, ఎల్డిఎం అయ్యప్ రెడ్డి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నాగరాజు, చంద్రశేఖర రావు, నరేందర్, పద్మా రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** బుధవారం మిడ్జిల్ మండల పరిధి బైరంపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నూతన గ్రామ అధ్యక్షుడిగా కాగుల రమేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పట్టుకోమ్మగా ఉన్నటువంటి యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలిపించడమే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ ముందుండి పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య, నాయకులు యాదగిరి, రమేష్ పంతులు,మల్లయ్య, సూరయ్య,పరమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బికే రెడ్డి కాలనీకి చెందిన ఉపాధ్యాయులు శోభ కరుణాకర్ గౌడులు తమ పిల్లల పెళ్ళి రోజు సందర్భంగా బుధవారం మహబూబ్నగర్ మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ప్రతి సంవత్సరం తమ వార్డులో పనిచేసే మునిసిపాలిటీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించే వారమని కానీ ఈ సంవత్సరం మరి కొంతమందికి ఇవ్వాలని ఉద్దేశంతో వివిధ కాలనీలలో పనిచేస్తున్నటువంటి మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశామన్నారు.

## రమణీయం రామలింగేశ్వరుని కళ్యాణోత్సవం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో జిల్లాకే తలమాణికంగా వెలుగొందు తున్న కందూరు రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయ పూజారులు, గ్రామస్తులు, ఎండోమెంట్ అధికారులు పార్వతి సమేత రామలింగేశ్వరుని దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి, కవిత దంపతులు పాల్గొని తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో మంచినీటి కుళాయిలను సీ సీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు 200 ట్రాన్స్ఫార్మర్స్ ను పంపిణీ చేసి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ పంపిణీ ధరూర్ మండల కేంద్రము సబ్ స్టేషన్ దగ్గర రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. గద్వాల నియోజకవర్గం సంబంధించిన 200 ట్రాన్స్ఫార్మర్స్, ప్రొసీడింగ్ పత్రాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగినది.ఎమ్మెల్యేకి అధికారులు పుష్పగుచ్ఛం ఇచి ఘనంగాస్వాగతం పలికారు. గద్వాల నియోజకవర్గం లో ఏడు గ్రామాలలో నూతన సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది అని తెలిపారు. గతంలో పాలించిన నాయకులు గ్రామాలలో సరిగ్గా విద్యుత్ లేక ఎంతోమంది ఇబ్బందులను పడేవారు రైతులైతే పంట పొలాల పండగ కాక సరైన నీళ్లు వసతి లేక ఎన్నో ఇబ్బందులు పడి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవాడు అని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి ఈ ప్రాంతంలోని రైతుల యొక్క కష్టాలను తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యంగా తాగునీరు ,విద్యుత్తు వంటి సమస్యలతో ఎంతోమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో 200 కోట్లతో దాదాపుగా 500 పైగా ట్రాన్స్ఫారం లో, పంపిణీ చేయడం జరిగింది.సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి మండలంలో ట్రాన్స్ఫారంలు పంపిణీ చేయడం జరిగింది. రైతులకు నీటి సమస్యను విద్యుత్ సమస్యను లేకుండా కొంతమేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం,విద్యుత్ శాఖ మంత్రివర్యులు నేతృత్వంలో రైతులకు 24 గంటల కరెంటు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందజేయడం జరుగుతుంది. ఏప్రిల్ లో పదవ తేదీ వరకు ప్రతి ఒక్క రైతుకు చివరి ఆయకట్టు వరకు విడతల వారిగా నీటిని అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని రైతులు ఎవరు కూడా అధైర్య పడకండి వద్దని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గం ప్రజలకు కరెంట్ అందజేస్తూ త్వరలోనే కొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది. త్వరలోనే వాటిని కూడా సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకొని గ్రామాలలో లో వోల్టేజ్ సమస్యలను లేకుండా చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ప్రస్తుతం సమాజంలో కరెంటు లేకపోతే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో విద్యుత్తును ఉపయోగించుకోవాలని కోరారు విద్యుత్ అధికారులకు శ్రమకు విలువ కట్టలేదని ఏ ఒక్క చిన్నగా విలువైన వ్యాపార సంస్థ అయిన పెద్ద ఇండస్ట్రీ అయిన ప్రతిదానికి కరెంటు ఉండాల్సిందే కాబట్టి కరెంటు అధికారులు అనునిత్యం పనిచేయడం జరుగుతుంది కొన్ని సందర్భాలలో కరెంటు పోవడంతో ప్రజలు అధికారులను ప్రజాప్రతిని తప్పుగా అర్థం చేసుకుంటారు. వారి సమస్యలను అర్థం చేసుకొని వారికి సహకరించాలని కోరారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గంలో ఏ ఈ గ్రామంలో కూడా లో వోల్టేజ్ కరెంటు లేకుండా చూసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మరికొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫారం లో తీసుకువచ్చే విధంగా నా సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ అందరి ఆశీస్సులతో మరొక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందు కు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసిలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్లు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ఉరుకుందు, మహబూబ్, నవీన్ రెడ్డి, శ్రీరాములు, కురుమన్న, వీరన్న గౌడ్, నాగన్న, గోపి, మొయినుద్దీన్, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నెట్టెం పాడు 104 ప్యాకేజీ ఎండిన వరి పంటను పరిశీలించిన బిజెపి నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం లోని నెట్టెంపాడు 104 ప్యాకేజీ ఎండిన వరి పంటను పరిశీలించిన బిజెపి నాయకులు, నెట్టెంపాడు ఎండిన కాలువలో క్రికెట్ ఆడి నిరసన తెలిపి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ రైతుల కోసం గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు రెండు లక్షల ఎకరాలకు నీరు అందించే లక్ష్యంగా ఆరోజు నెట్టెం పాడు ప్రాజెక్టు పనులను 90%శాతం పనులను పూర్తి చేయడం జరిగింది. కానీ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం మిగిలిన పనులు కూడా పూర్తి చేయకుండా రైతులను నట్టేట ముంచారు . వాస్తవంగా ర్యాలం పాడు 4టీఎంసీ లు ,గుడ్డేం దొడ్డి 1టీఎంసీ, తాటికుంటా 1.45టీఎంసీ ,ముచ్చొనిపల్లి 1.45 టీఎంసీ నాగర్ దొడ్డి 0.69 టీఎంసీ లు ఉండాలి కానీ ఏ రిజర్వాయర్ కూడా పూర్తి సామర్థ్యం లేకుండా రైతులను మోసం చేస్తున్నారు. పూర్తి సామర్థ్యం నిండితే ఖరీఫ్ కు 2 లక్షల ఎకరాలు, రబికి లక్ష ఎకరాలు నీళ్లు అందుతాయి. కానీ ఖరీఫ్ లో లక్ష ఎకరాలకు రబి కు అధికారుల లెక్క ప్రకారం 24 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయని అన్నారు. కానీ రైతుల పరిస్థితి ఏంది? గద్వాల్ ,అల్లంపూర్ కు పూర్తిస్థాయి నీళ్లు అందాలంటే 104 ,105, 106, 107 ప్యాకేజీలు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. 104 ప్యాకేజ్ పూర్తి చేసి కొండాపురం ,కేటి దొడ్డి, నందిన్నే, ఇర్కి చెడు, చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇవ్వాలని అన్నారు. 107 చివరి ఆయకట్ట అయినా బలిగేరా, గట్టు ,మాచర్ల ,ఇందూ వాసి, బొయిలగూడెం నీళ్లు ఇవ్వాలని అన్నారు. 99, 100 ప్యాకేజీ పూర్తి చేసి 70 వేల ఎకరాలకు నీళ్ళందించాలి. గట్టు ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేసి ఖరీఫ్ కు రెండు లక్షల ఎకరాలు, రబి కు ఒక లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో రైతుల పక్షాన పాదయాత్రతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, మండల అధ్యక్షులు శ్రీపాద రెడ్డి చెనుగోని పల్లి శ్రీను,కెటి దొడ్డి మండల నాయకులు హానిమి రెడ్డి, ఎర్ర బీమ్ రెడ్డి, నల్లారెడ్డి,మైల గడ్డ రాముడు, సాయన్న, రాముడు ,దేవేందర్ రెడ్డి కృష్ణకాంత్ వాచానయక తదితరులు ఉన్నారు.

# చెంచుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట వనమయూరి గెస్ట్ హౌస్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ఆధ్వర్యంలో గవర్నర్ పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను, చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచు ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, వారికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, హౌసింగ్, తాగునీరు, రహదారి సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలను మెరుగుపరచేందుకు వివిధ ప్రణాళికలు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అప్పాపూర్ ,భౌరాపూర్, ఈర్లపెంట, సంగిడి గుండాల ,మేడిమల్కల చెంచుపెంటలలో నివసించే ప్రజలకు కావలసిన కనీస సదుపాయాలను కల్పించేందుకు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ అధికారులు చెంచుపంటలలో చెక్ డ్యామ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, బావులను త్రవ్వించాలని, పాఠశాలలో కనీస సదుపాయాలైన నీటి వసతి కరెంటు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెంచుపెంటలలో నీ ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కో అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్, ఐటీడీఏ పీవో, గిరిజన కార్పొరేషన్, డీఆర్‌డీఓ, డిటిడిఓ, రెడ్‌కో శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా లీగల్ ఆఫీసర్ కవిత అడ్వకేట్ మాట్లాడుత పిల్లలకు సమస్యల్లో చైల్డ్ మ్యారేజ్ , చైల్డ్ లేబర్ , వివిధ రకాలుగా బడికి దూరమైన పిల్లలు,ఉన్నప్పుడు 1098 అనే చైల్డ్ హెల్ప్ లైన్ కి ఏ టైంలో అయినాఫోన్ చేసి పిల్లల వివరాలు చెప్పాలి అని ఆవివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఇది 24/7 ఉంటుంది, అదేవిధంగా 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆడపిల్లల పట్ల దురుసుగా వ్యవహరిస్తే ఫోక్స్ యాక్టివ్ ప్రకారం వాళ్లకు కఠినమైన చర్యలు ఉంటాయని, ఎడ్యుకేషన్ యాక్ట్ గురించి వివరించడం జరిగింది.లీగల్ యాడ్స్ ఆర్ఫన్స్ ఏమి గురించి వివరించడం జరిగింది, ఇందులో భాగంగా చైల్డ్ మ్యారేజ్ యాక్టివ్ గురించి చైల్డ్ లేబర్ యాక్ట్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా రాణి కౌన్సిలర్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి పిల్లలకు వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్,ఎం జె పి స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాదు- ఇది అక్రమ అరెస్టుల పాలన



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రం లో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సర్పంచ్లను అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యగా మదనాపురం మండల మాజీ సర్పంచులు మండిపడ్డారు. పోలీసులతో అక్రమ అరెస్టులతో ప్రజా సమస్యలపై గళం ఎత్తే వారిని అనగదొక్కడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని పల్లె ప్రకృతి వనం బిల్లులను వైకుంఠధామం బిల్లులను పెండింగ్లో పెట్టి నిత్యం ప్రజల్లో ఉండి పని చేసే సర్పంచులను వారి కుటుంబాలను రోడ్డుపైకి లాగే ప్రయత్నం చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం తథ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కురుమూర్తి, కోట్ల తిరుపతయ్య, టికే కృష్ణ, శివశంకర్ నాయుడు, రాజ్ కుమార్ లను అరెస్టు చేయడం జరిగింది.

## మూడునెలల జీతం చెల్లించాలని టియుసిఐ యూనియన్ ఆధ్వర్యంలో భిక్షాటన



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలుగ్రామాల నుండి వచ్చిన పరిశుద్య కార్మికులు బుధవారం మండల కేంద్రంలో టియుసిఐ యూనియన్ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా పరిశుద్య కార్మికులు మాట్లాడుతూ గత మూడునెలల నుండి జీతాలు రాక వాళ్ళ కుటుంబ పోషణ ఆర్థికంగా కష్టంగా మారిందన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం గ్రామాల్లో పని చేసే పరిశుధ్య కార్మికుల పట్ల చీమకుట్టనట్టు వ్యవహరిస్తుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ జీతాలను మాంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భిక్షాటన చేస్తూ వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించక పోతూ, ఈ నెల మార్చి 18న చలో కలెక్టరేట్ ముట్టడిస్తామని కార్మికులు తెలిపారు.

## నారాయణపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జిగా కృష్ణ వర్ధన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** తెలంగాణలో యువతను బలోపేతం చేయడానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యకర్తలను జిల్లాల వారీగా ఇన్చార్జిలుగా నియమించారు. మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన కృష్ణ వర్ధన్ రెడ్డి ని నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జకిడి శివ చరణ్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి , కృష్ణ వర్ధన్ రెడ్డి ప్రస్తుతం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కృష్ణ వర్ధన్ రెడ్డి సేవలను రాష్ట్ర యువజన కాంగ్రెస్ గుర్తించి నారాయణపేట జిల్లా ఇన్చార్జిగా నియమించింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురభి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

## గజ్జలమ్మదేవి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పేరపళ్ళ గ్రామంలోని శ్రీ గజ్జలమ్మదేవి దేవాలయంలో జాతరకు బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, యువకులతో కలిసి బుధవారం రోజు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను మాజీ సర్పంచులు, గ్రామస్థులు, దేవాలయ నిర్వాహకులు శాలువలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంత్, రుద్రారెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, గోపాల్ గౌడ్, ఎం.సంతోష్, కె.లక్ష్మణ్, చామకూర నగేష్, కృష్ణ, అనిల్, గ్రామపెద్దలు రవిగౌడ్, ఓబన్న, శంకర్, వెంకటప్ప, మోహన్, వీరన్న గౌడ్, నర్సింహులు, రాఘవరెడ్డి, శివాజీ కమిటీ సభ్యులు సాయికుమార్, ఆంజనేయులు, రాజు, గోపి, భీమేష్, కావేష్, అధిక సంఖ్యలో యువకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొక్కలు మానవ సంక్షేమానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయి

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల మేజర్న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెమినార్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడేలా విద్యను ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ కళాశాల నందు వృక్షజీవితం మరియు మానవ సంక్షేమంపై జీవ విజ్ఞాన దృక్పథాలు పై ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలలో నేర్చుకునే విషయాలను నిజజీవితంలో ప్రయోగించి, సమాజానికి ఉపయోగపడేలా చేయాలన్నారు. ఇలాంటి సెమినార్లను పూర్తిగా ఉపయోగించుకుని, కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. మొక్కలు మానవ సంక్షేమానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయని, ముఖ్యంగా ఔషధ గుణాలు కలిగిన మొక్కలపై పరిశోధనలు చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం మరియు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. మొక్కల నుండి వృద్ధి చెందే ఉత్పత్తులను శాస్త్రీయంగా పరిశోధనలు చేసి గుణాత్మకమైన ఆహారాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. గద్వాల్ నుంచి ఎస్బీఐ ఛైర్మన్ లాంటి గొప్ప వ్యక్తులు వచ్చినట్లు, భవిష్యత్తులో ఇక్కడి విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, మీరు ఇతరులకు రోల్ మోడల్గా నిలిచేలా కృషి చేయాలన్నారు. అనంతరం సెమినార్లో పోస్టర్ ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.స్వర్ణ లత బోటనిస్ట్,బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా,డా.ఎస్. ఖలందర్ బాషా ప్రిన్సిపాల్, డా.సుదీర్ కుమార్, సహ వ్యవస్థాపకులు బయోజెనిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డా.చంద్ర శేఖర్ వ్యవస్థాపకులు చందు బయాలజీ క్లాసెస్, డా.ఎస్. కర్నాకర్ కన్వీనర్ %ఒ% విభాగాధిపతి బోటనీ విభాగం, ఏ. రాధిక, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ డైరీ ఛైర్మన్ పాడి రైతులతో చర్చలు సఫలం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని తన ఛాంబర్ లో కల్వకుర్తి కి చెందిన పాడి రైతుల ప్రతినిధులతో చర్చలు జరిపారు. తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు మనకోసం కిషోర్, వెంకట్ రెడ్డి, ఖాజా పాషా, రఘుమా రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. పెండింగ్ లో ఉన్న పాల బిల్లులు ఈ నెల చివరి నాటికి క్లియర్ చేస్తామని చైర్మన్ అమిత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు కిషోర్ తెలిపారు. పాల బిల్లులు చెల్లించిన అనంతరం రాష్ట్రంలోని అన్ని ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి ధర విషయంపై చర్చిస్తామని చెప్పడం జరిగిందని కిషోర్ తెలిపారు, మార్కెటింగ్ లో పాల రైతులను భాగస్వామ్యం చేసి, పాల రైతుల సమావేశాలు డివిజన్ వారీగా ఏర్పాటు చేసి వారికి విజయ డైరీ ప్రొడక్ట్స్ ని అందుబాటులో ఉంచి ప్రచారం చేయడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని చైర్మన్ ను కోరినట్లు కిషోర్ తెలిపారు, దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు కిషోర్ పేర్కొన్నారు. పాడి రైతుల ప్రతినిధులు చైర్మన్ ముందు పలు డిమాండ్లను విన్నవించినట్లు కిషోర్ తెలిపారు, విడతలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇవ్వడం జరిగిందని కిషోర్ పేర్కొన్నారు.

## చెరువులను, ఆయకట్టును పరిశీలించిన తహసిల్దార్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామ పరిధిలోని పెద్దచెరువు,చిన్నచెరువుల ఆయకట్టు క్రింద ఉన్న రైతులు బోరుబావులతో క్రింద యాసంగి పంటగా వరి నాటారు అనివార్య కారణాలవల్ల బోరు బావులలో భూగర్భ జలం తగ్గిపోవడం వల్ల,వరి పంట ఎండిపోతున్న కారణంగా మండల తహసీల్దార్ శ్రీనివాస్ కు రైతులు అర్జీ పెట్టుకున్నారు. బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్,ఎంఏఓ కృష్ణ కిషోర్, నీటిపారుదల శాఖ ఏఈ అనిల్ సాగర్,ఆర్ఐ గాయత్రి,వ్యవసాయ విస్తరణాధికారి ఆనంద్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డిలు గ్రామాన్ని సందర్శించి,రెండు చెరువులను ఆయకట్టును క్షేత్రస్థాయిలో పరిశీలించి,వారానికి ఒకసారి చొప్పున చెరువుల నుండి నీటిని విడుదల చేసుకునే విధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో,గ్రామ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ,చెరువులను కాపాడుకోవలసిన బాధ్యత అందరి పైన ఉంటుందని,చెరువులలో ఉన్న నీటిని వృధా చేస్తే ఈవేసవిలో పశువులకు త్రాగడానికి కూడా నీరు ఉండదని,గ్రామ ఆయకట్టులో పంట నాటిన రైతులు పొదుపుగా వృధా కాకుండా నీటిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోమాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొందూటి నరేష్,ఉపాధ్యక్షులు రాములు,ప్రధాన కార్యదర్శి యాదయ్య,నాయకులు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ధారా రామచంద్రయ్య, సదాశివరెడ్డి,రమేష్ గౌడ్, రఘునందన్ రెడ్డి,హర గణపతి, వెంకటయ్య, నరసింహులు, గోపాల్, లక్ష్మణ్, మల్కయ్య, లస్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేయ్యండి -ప్రాణ దాతలవండి-ప్రిన్సిపాల్ డా మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియా మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ లో రెడ్ క్రాస్ మరియు నేషనల్ యూత్ ప్రాజెక్ట్ ఆర్గనైజషన్ లు సంయుక్తంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ ల 94 వ వర్ధంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ రక్తదాన శిబిరం బ్రోచర్ ను ప్రిన్సిపాల్ డా మధుసూదన్ రెడ్డి ,రెడ్ క్రాస్ చైర్మన్ డా నటరాజ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ ,మాట్లాడుతూ ,రక్త దానం చెయ్యడం ద్వారా ఆపద లో ఉన్న వారి ప్రాణాలను రక్షించ్చవచ్చని,ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువత రక్తదానం చేసి, ప్రాణ దాతలవ్వాలని పిలుపు ఇచ్చారు. రెడ్ క్రాస్ చైర్మన్ డా నటరాజ్ మాట్లాడుతూ ,సంవేదన -2 ద్వారా లక్ష యాభై యూనిట్ ల రక్త సేకరణ (1,50,000) లక్ష్యం గా పెట్టుకున్నామని అన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య ,రాజనీతి శాస్త్ర విభాగధిపతి డా కుమార స్వామి ,సోషల్ వర్క్ విభాగధిపతి డా పర్వతాలు,యాదరాజ్ ,ప్రోగ్రాం అధికారులు డాగాలేన్న ,డా రవికుమార్, డా ఈశ్వర్ కుమార్ ,డా జ్ఞానేశ్వర్,అధ్యాపకులు డా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లింగ అసమానతలతో మహిళలపై వివక్షత - ఐఎన్ టియూసి రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** లింగ అసమానతల కారణంగా మహిళలు తమ జీవితంలోని వివిధ దశలలో వివక్షత, హింస ఎదుర్కొంటున్నారని ఐఎన్ టియూసి రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్ ఆందోళన వెలిబుచ్చారు. బుధవారం ఆత్మకూర్ లో స్థానిక విలేకరులతో శ్రీనివాస్ మాట్లాడారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (%×చీఖజ%), దాని అనుబంధ వ్యవసాయ, కార్మిక సంఘాలతో పాటుగా, గ్రామీణ, వ్యవసాయ, మహిళా కార్మికులు అందించిన సేవలను గౌరవించే లక్ష్యంతో లింగ సమానత్వం కోసం "యాక్సిలరేట్ యాక్షన్" అనే ప్రపంచ పిలుపుతో కలిసి ఐఎన్టియూసి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ సమాజంలో 44 శాతం మంది మహిళలు అవగాహన లేమితో చట్టబద్ధమైన 18 ఏళ్ల వయసుకు ముందే వివాహం చేసు కుంటున్నారని పేర్కొన్నారు. అలాగే 37శాతం వివాహిత మహిళలు జీవిత భాగస్వామి హింసను ఎదుర్కొంటున్నారని, మరో 76 శాతం గ్రామీణ ప్రాంత వివాహిత మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారని చెప్పారు. అదే సందర్భంలో 74 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతుండం ఆందోళనకరమన్నారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మహిళ కార్మికుల హక్కుల అవగాహన కల్పించడంతో బాటుగా, అన్యాయానికి వ్యతిరేకంగా మాట్లాడటంలో ముందుంటుందని పేర్కొన్నారు. ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.డి చంద్రశేఖర్ పిలుపుమేరకు మహిళా కార్మికులను సంఘటితం, సాధికారత, మెరుగైన వేతనాలు, పని వంటి పరిస్థితులపై కార్యక్రమాలను చేపడుతున్నట్లు బోరింగ్ శ్రీనివాసులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నాగసానిపల్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** నాగసానిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులై బోధన చేశారు. ప్రధానోపాధ్యాయుడుగా నందీశ్వర్, మండల విద్యాధికారిగా తులసి వ్యవహరించారు. మొత్తం 12 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అందంగా ముస్తాబై వచ్చిన నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాఠశాల ప్రాంగణం కిటకిటలాడింది. పాఠ్యాంశ బోధనలో ఆకర్షణీయమైన బోధనోపకరనాలు ఉపయోగించి వినూత్న పద్ధతులను ఉపయోగించి బోధించారు. నేటి స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమాలు అత్యుత్తమ బోధన అందించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. మండల విద్యాధికారి హనుమంతు మరియు పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీ నరేష్, శ్రీనివాసులు , ఐఈడి ఉపాధ్యాయుడు స్వామి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలని పోస్టల్ విడుదల



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో బాల్యవివాహాలు అరికట్టాలని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు జిల్లా బాలల సంరక్షణ లక్ష్మమ్మ మాట్లాడుతూ మండలంలో బాల్యవివాహాలు లేకుండా చూడాలని దానికోసం అన్ని గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు సమన్వయం చేసుకొని ముందస్తుగా గుర్తించినట్లయితే బాల్యవివాహాలను నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ఎవరైనా బాల్య వివాహాలు చేయాలన్న చూస్తే 1098 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు బాల్యవివాల చేసుకోవడం వల్ల రక్తహీనత ఏర్పడడమే కాక ఆర్థికంగా వెనుక పడడం గృహహింస గురి కావడం ఉన్నత స్థానాలు అధిరోహించడానికి బాల్యవివాహాలు అడ్డుగా మారుతాయని చిన్నతనంలో పెళ్లి చేయడం వల్ల శారీరకంగా మానసికంగా కృంగిబాటు ఏర్పడుతుందని ఆమె అన్నారు తాసిల్దార్ తిలక్ రెడ్డి పోస్టర్ ను విడుదల చేశారు డీసీపీయూ సోషల్ వర్కర్ లు ఉన్నారు

## మస్తీపూరులో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకొని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల్లో విద్యార్థులందరూ పొదుపు ఖాతాలను తెరిపించుకోవాలని కోరారు. విద్యార్థులు బ్యాంకులో పొదుపు ఖాతాలను తెరిచి డబ్బులను జమ చేసుకున్నట్లయితే భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉత్తీర్ణత ను సాధించాలని కోరారు. గ్రామస్తులు బ్యాంకు మేనేజర్ కు ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటన్న, ఉపాధ్యాయులు ప్రభాకర్, శ్రీనివాసులు, రామన్ గౌడ్, పాండు, నాగరాజు పాల్గొన్నారు

## ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో పథకంలో భాగంగా బాలికా సాధికారతకై మద్దూర్ కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పీఏసీస్ చైర్మన్ నర్సింహులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీములు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో పథకం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య ప్రాధాన్యత వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ, కాంగ్రెస్ నాయకులు జంగం బాబు,సీడీపీఓ వెంకటేశ్వరమ్మ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహులు, సాక్షీ అంజయ్య జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, శిక్షణ కేంద్రం నిర్వాహకులు కంరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత 6, 7 వార్డులలో సమస్యలను పరిష్కరించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని 6,7 వార్డులలో నెలకొన్న సమస్యలన్నీటిని పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి. వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని 6,7 వార్డులలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ డి ఎం ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన డ్రైనేజీ లేక ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నావని ఆయన ఆందోళన చెందారు. ఆ ప్రాంతంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చి చేరుతుందని తెలిపారు. మురుగు కాల్వ, సిసి రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎర్ర గొల్లలు నివాసం ఉండే ప్రాంతంలో మురుగునీరు వచ్చి చేరుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని ఆ ప్రాంత వాసులకు అనేక రోగాలకు గురవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతం నుంచి సవరమ్మ దేవి ఆలయం వరకు పెద్దగా మురుగు కాలువను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. మంచినీటి సౌకర్యం ప్రజలకు అందించేటట్లు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏడవ వార్డులో సీసీ రోడ్లు లేక ప్రజలు అనేక అవస్థలకు గురవుతున్నారని ఆయన ఆందోళన చెందారు. ముస్లింల ఈద్గా వెనుక బాగాన సిసి రోడ్డును నాగల్ కడుమూరు రోడ్డు వరకు కలుపుటకు రోడ్డును మంజూరు చేయాలని ఆయన కోరారు. మస్తీపూరు గ్రామానికి వెళ్లే రహదారిని మరమ్మతులు చేసి ప్రజలకు రవాణా సౌకర్యంను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 6, 7 వార్డులలో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు పురపాలక అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విష్ణు, కర్ణాకర్, తిరుమల శ్రీను, చంటి, మల్లేష్, అంజి, జహంగీర్, ఫయాజ్, రాజేందర్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికే అడ్డాలు కేటాయించాలి: పుట్ట ఆంజనేయులు




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు జీవిస్తున్న వారికి వారికే అడ్డాలు కేటాయించాలని వనపర్తి మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగిస్తూ గత 40 సంవత్సరాలుగా పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన డ్రైనేజీ పై డబ్బాలు వేసుకుని జీవించారు. రోడ్డు వెడల్పు లో భాగంగా బలవంతంగా డబ్బాలు తొలగించారు. మున్సిపల్ అధికారులు తొలగించే సమయంలో మూడు నెలలలో మళ్లీ మీ డబ్బాలు మీకే వేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ నాలుగు సంవత్సరాలు అయినా డబ్బాలు వేయించలేదు. కానీ రోడ్డు వెడల్పు లో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన పానగల్ రోడ్డులో మరియు జిల్లా ఆస్పత్రి పక్కన, ఎన్టీఆర్ కళాతోరణం చుట్టూ, రాజీవ్ చౌక్ లో రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించిన డబ్బాలను మున్సిపాలిటీ నుండి డబ్బాలు వేయించి కిరాయిలకు ఇచ్చారు. ఆత్మకూరు పట్టణంలో రోడ్డు వెంట డబ్బాలు వేయించి మున్సిపాలిటీ నుండి కిరాయిలకు ఇచ్చారు. అదే పద్ధతుల్లో పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన డబ్బాలు వేసుకొని జీవిస్తున్న వారికి తిరిగి డబ్బాలు వేయించి మున్సిపాలిటీకి ఆదాయం వస్తుంది. చిరు వ్యాపారులకు జీవనం సాగుతుంది. కావున పాలిటెక్నిక్ కూడా ఆనుకొని ఉన్న డ్రైనేజీ పై డబ్బాలు వేయించి ఇవ్వాలని కోరుతున్నాం. లేనిచో 60 కుటుంబాలు వీధిన పడి రోడ్డుపై పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరిస్తున్నాం. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ సభ్యులు జి. బాలస్వామి, గంధం గట్టయ్య, ఎల్. బిసన్న ,నందిమల్ల రాములు, చిరు వ్యాపారుల సంఘం నాయకులు అధ్యక్షులు కే. భాస్కర్, కార్యదర్శి రామస్వామి, ఉపాధ్యక్షులు బాలే సాబ్, కోశాధికారి చంద్రుడు, నాయకులు రవీందర్, సత్యం, నాగరాజు, షేక్షావలి, జి. రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి...ఏబీవీపీ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అర్జున్ సాతర్ల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అర్జున్ సాతర్ల మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, శివకుమార్ , నగర ఉపాధ్యక్షులు బంటి, చరణ్, హరికృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణ భారతి పారామెడికల్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి %-% ఏబీవీపీ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో స్వర్ణ భారతి పారామెడికల్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని వనపర్తి డీఈఓ అంజయ్య కి వినతిపత్రం ఇవడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూపెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి పారామెడికల్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులు మరియు కళాశాల ఫీజులు వసూలు చేసినప్పటికీ, వాటిని సంబంధిత బోర్డులకు చెల్లించలేదు. హాల్ టికెట్ల కోసం విద్యార్థులు కళాశాలకు వెళ్ళినప్పటికీ, యాజమాన్యం తప్పుదోవ పట్టిస్తూ రోజూ వాయిదా వేసింది. చివరికి పరీక్ష రోజున కళాశాల మూసివేయడంతో విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేకపోయారు.స్వర్ణ భారతి పారామెడికల్ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి. కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే కళాశాల యాజమాన్యాన్ని ఉపేక్షించకూడదు. విద్యార్థులకు తక్షణమే న్యాయం జరగాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, విద్యార్థి నాయకులు మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు లక్షల అప్పు ఉన్న రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

### - మక్తల్ నియోజకవర్గ కేటీఆర్ యువసేన సోషల్ మీడియా కన్వీనర్ ఎన్ బి నాయుడు



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం బ్యాంకులో రెండు లక్షల అప్పులు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెపడ్డం హాస్యాస్పదమని, హామీలు నెరవేర్చని ప్రభుత్వంపై రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మక్తల్ నియోజకవర్గ కేటీఆర్ యువసేన సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.బి నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సంవత్సరం పెట్టుబడులు కూలీల రేట్లు అధికంగా పెరగడంతో పంటల ద్వారా వచ్చిన డబ్బులు అసలుకే సరిపోలేదని వారు తెలిపారు. పెట్టుబడుల కోసం ప్రైవేటు వాళ్లతో అప్పు చేయడం వలన వడ్డీలు కట్టలేక పోతున్నామని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని చేతగాని ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు నెరవేర్చామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ కాక రైతులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీని రైతులకు చేసి రైతులను ఆదుకోవాలని ఎన్.బి నాయుడు కోరారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**మక్తల్ మేజర్ న్యూస్** రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో అయ్యప్ప డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆధ్యాత్మికం , సేవ దృక్పథం కలిగి ఉండాలని ఉద్దేశంతో ఫస్ట్ ఎయిడ్ , సిఆర్పి పై అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ మెంబర్ బాబుల్ రెడ్డి మాట్లాడుతూ .. విద్యార్థులు సమాజం పట్ల సేవా దృక్పథం కలిగి ఉండాలని, ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా రక్షించాలో ప్రత్యక్షంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. అదేవిధంగా ఈనెల 15 నుంచి 18 వరకు నేరడగం జాతర సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఈ నాలుగు రోజుల పాటు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమంలో పాల్గొనాలని విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ కళాశాల డైరెక్టర్ అనంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా అధ్యక్షులు డి.వి.చారి, రెడ్ క్రాస్ మహబూబ్ నగర్ మేనేజర్ నరసింహ, లైన్స్ క్లబ్ క్లబ్ కోశాధికారి కే. అంజన్ ప్రసాద్, ఉపన్యాసకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో జంగిలి ఈదమయ్య. ఈదుల పల్లి సాయమ్మ. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఈదమయ్యా కుటుంబానికి. పదివేల రూపాయలు. ఈదులపల్లి సాయమ్మ కుటుంబానికి ఐదు వేల రూపాయల. నగదును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బి ఆర్.ఎస్ పార్టీ పరంగా బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసానించారు ఆయన వెంట . మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. నాయకులు. ఎల్ ఎన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. నాయకులు. మధుసూదన్ రెడ్డి. యువ నాయకులు .అనంద్. శేఖర్ ముదిరాజ్. ఈదులపల్లి జగన్. జోగు రవికుమార్. తదితరులు పాల్గొన్నారు

## మద్దూరు మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన భారతీయ జనతా పార్టీ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్** : మద్దూరు మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయంలో శాలువతో సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అభివృద్ధికి కమిషనర్ సహకరించాలని పలువురు కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భవానిశంకర్, ప్రధాన కార్యదర్శి టీ సాయిలు, ఉప అధ్యక్షులు డీకే భరత్, శక్తి కేంద్రం ఇంచార్జ్ కోశాధికారి రాఘవేంద్ర చారి, బుత్ అధ్యక్షులు శ్రీనివాస్, ఆర్ భరత్, కాశీనాథ్, %జ% హరీష్, శేఖర్,గోవింద్ రాజ్, బాలకృష్ణ, భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లపై అఘయిత్యానికి పాల్పడ్డ నిందితుని కఠినంగా శిక్షించాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జగిత్యాల ఆశా వర్కర్ అఘాయిత్యానికి పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి ఆమెకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆశ యూనియన్ కోటకొండ పి హెచ్ సి నాయకురాలు రాధిక డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో సబ్ సెంటర్ ముందు భోజన విరామం సమయంలో ప్లే కార్డ్స్ పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులకు హింసలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వాలు కఠినంగా శిక్షించలని డిమాండ్ చేశారు. మహిళాలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ,రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేసిన వారిలో ఆశ యూనియన్ నేతలు కృష్ణవేణి నరసమ్మ మంజుల వెంకటేశ్వరి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో తిరుపతి రెడ్డి కూతురు వివాహానికి హాజరైన, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు పెబ్బేరు మండలం కేంద్రంలో వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉదయ్ కుమార్ వెన్నెల వివాహానికి హాజరైన, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా గొర్ల కాపర్ల అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, నదిమల అశోక్ , మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, చిట్యాల రాము , పెబ్బేర్ టౌన్ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథ్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి , మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి,వడ్డే శ్రీనివాసులు,యాదవ్ స్వామి , కె.బాలస్వామి , ఎల్లయ్య, పాతపల్లి గోవింద్ వేణు, అఖిల్ , సురేష్, శేఖర్ఆచారి ,తోట శీను, శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కూతురు ప్రీతి రెడ్డి భరత్ చంద్ర రెడ్డి ల వివాహం ఈ నెల 6 న జరిగిన సందర్భంగా ఈ రోజు అన్నసాగర్ గ్రామంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మదనాపురం మండల బిఆర్ఎస్ నాయకులు మదనాపురం మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు కృష్ణయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రవణ్ కుమార్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిట్లీ యాదగిరి, మండల మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్ రాములు యాదవ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి,సీనియర్ నాయకులు కొల్లూరు బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, మహేష్ యాదవ్, ఆవుల బాలకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, శివశంకర్ నాయుడు,మాసన్న, దేశీ వెంకటేష్,మనోజ్ కుమార్,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ కూతురు కూతురు అల్లుడు వివాహ కార్యక్రమం కొత్తకోట బి పి ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు అనంతరం శివన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కొత్తకోట మదనాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన వస్పుల్ జిహెచ్ఎం వెంకటయ్య



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రం ఎమ్మార్సీ భవనం లో నూతన ఎంఈఓ గా జె. వెంకటయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఈఓ సుధాకర్, స్థానిక జిహెచ్ఎం సరస్వతి, మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మరియు ఉపాధ్యాయులు హాజరయ్యి ,తమ పాత ఎంఈఓ కి వీడ్కోలు పలికి,నూతన ఎంఈఓ కి స్వాగతం తెలిపి, ఇరువురిని శాలువాలు , పూల దండలతో సన్మానించారు.అనంతరం బీజేపీ నాయకులు నూతన ఎంఈఓ కి శాలువాలతో సత్కరించి మండలంలోని అన్ని పాఠశాలల విద్యాభివృద్ధికి కృషి చేయాలి అని , తమ బాధ్యతగా ఎంపీ నిధుల నుంచి అన్ని పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తాము అని తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులు గా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రిన్సిపాల్ గా లవిన్, కలెక్టర్గా గౌతం, డీఈవోగా ధన్విన్ తేజ, ఎంఈఓ గా అభిలాష్, వైస్ ప్రిన్సిపల్ గా అద్విత్ మంజిత్, మరో 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలని అలరించాయి. ఉత్తమంగా బోధించిన విద్యార్థిని ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలను ముందస్తు అరెస్ట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వీఆర్ఏల ను ముందస్తు అరెస్టు చేశారు వనపర్తి జిల్లా జేఏసీ ప్రతినిధి గోపి మాట్లాడుతూ జీవో నెంబర్ 81 85 ప్రకారం 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల జేఏసీ డిమాండ్ మేరకు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిందని తెలిపారు హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నట్లు తెలిపారు వీఆర్ఏలు 80 రోజులపాటు పోరాటం చేయగా ప్రభుత్వం చర్చలు జరిపి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు వీఆర్ఏల వారసులు బొందయ్య లక్ష్మి బాలమ్మ తదితరులున్నారు

## మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు : ఎస్సై. బి. సురేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలను నడిపినట్ల యితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై. బి. సురేష్ హెచ్చరించారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని కిష్టం పల్లి రోడ్డు మార్గంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని వాహన చోదకులకు ఎస్సై సురేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు బృందం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆరవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో ఏడు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, బుధవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథ్స్, బోటనీ, సివిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అయిన వెల్లడించారు, 1479 విద్యార్థులకు గాను, 1437 మంది విద్యార్థులు హాజరయ్యారని, 42 మంది విద్యార్థులు గై హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

## బోరింగ్ శ్రీనివాస్ ను అభినందించిన ఎమ్మెల్యే



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన ఆత్మకూర్ వాసి బోరింగ్ శ్రీనివాస్ ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు. కార్మికుల సమస్యల సాధన కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి గీత కార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, నాగేశ్వర్, మచ్చుందర్ గౌడ్, గాలి పంపు శ్రీనివాసులు, ఈ ర్ల దిన్నె శ్రీనివాసులు బుచ్చన్న, సైకిల్ నరసింహులు, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పించాలి
## - మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ఎల్ ఆర్ఎస్ 25 శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్స్, ఎల్టిపీస్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు అనాథరైజ్డ్ లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25% రాయితీ లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 28 తేదీ 20.02.2025 ద్వారా ఎల్ ఆర్ ఎస్ కట్టుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ రిజిస్టార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్ తో పాటు , ఎల్టిపీలు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన తహసీల్దార్, ఎంఏఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామంలో పంటలను క్షేత్రస్థాయిలో మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ బుధవారం సంయుక్తంగా పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ఆరుతడి పంటలను నాటుకోవాలని,వేసవి కాలంలో బోరు బావులలో నీటి శాతం తగ్గే అవకాశం ఉన్నందున,వరి పంటను నాటుకుంటే నీరు సరిపడదని,అందుకు రైతులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ అనిల్ సాగర్,ఏఈ ప్రభు,మండల ఆర్ఐ గాయత్రి,మండల వ్యవసాయ విస్తరణాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ
## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి




**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, నిరుద్యోగుల కలను తీర్చే విధంగా కొలువుల పండుగను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. హైద్రాబాద్ రవీంద్ర భారతి వేదికగా ప్రజా ప్రభుత్వం లో కొలువుల పండుగ లో భాగంగా విద్య శాఖ లో 1532 మంది లెక్చరర్ ఉద్యోగ నియామక పత్రాలను తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేశామని, తాజాగా గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేశామని, త్వరలోనే ఉద్యోగ ఎంపికలు ఉంటాయని చెప్పారు. దీంతోపాటు వీలైనంత త్వరగా మరో డీఎస్సీ నోటిఫికేషన్ సైతం జారీ చేస్తామని చెప్పారు. నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారీ, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఎండా కాలం మొదల వుతున్న సందర్భంగా కోటకొండ గ్రామంలో నీటి సమస్య లేకుండా గ్రామ కార్మికులు గ్రామంలో సమస్యలు తలెత్తకుండా ఏప్పటికప్పుడు సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కార్మికులకు సూచించారు కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి. గ్రామంలోని ముఖ్యమైన కాలనీలో నీటి సమస్యలున్న కొన్ని ప్రాంతాలను పరిశీలించి అది వెంబడే పేరు చేయాలని కార్మికులకు సూచించారు. ప్రజలకు నీటి ఆ సౌకర్యం రాకుండా చూడాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా ఎండాకాలం కాబట్టి నీటి ను జాగ్రత్తగా వాడాలని అనవసరంగా నీటిని వృధా చేయొద్దని అన్నారు. అలాగే మిషన్ భగీరథకు సంబంధించిన ఎ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా సహాయక చర్యలు

**- ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో రోబోటిక్ సహాయంతో సహాయక చర్యలు ముమ్మరం**
**- సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన బృందాలు**
**- డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** ఎస్ఎల్బిసిటన్నెల్ కార్యాలయంలో సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు ఎస్ ఎల్ బి సి టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లారు. రోబో ద్వారా టన్నెల్ లోపల ఉన్న శిథిలాలను తొలగించడం, భూమిని తవ్వడం, వంటి సహాయక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోబో మానవ సహాయక సిబ్బంది చేరలేని ప్రమాదకర ప్రాంతాల్లో పనిచేయడం, ,మనుషుల కన్నా 15 రెట్లు అత్యధిక సామర్థ్యంతో రోబో పనిచేయడం ప్రత్యేకత అని, టన్నెల్‌లో సహాయక చర్యలను వేగంగా పూర్తి చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థంగా ముందుకు తీసుకెళ్లే తీసుకెళ్లడానికి రోబోలు ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల ఉన్న శిథిలాలు, మట్టి కుప్పలు, తేమ, ఆక్సిజన్ సమస్యలు వంటి అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని, రోబోలను రంగంలోకి దించినట్లు తెలిపారు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా 40 హెచ్పి పంపు సహాయంతో బురదను బయటికి పంపనున్నారు. ఈ రోబో గంటకు 5000 క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించే సామర్థ్యం కలిగి ఉందని అధికారులు తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, రోబోను పరిశీలించిన అనంతరం, అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో విజయ్, అక్షయ్ తమ బృందంతో కలసి లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశానికి వెళ్లారు ప్రస్తుతం సహాయక చర్యల్లో 12 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన బృందాలు 24 గంటలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. మానవ సహాయక బృందాలకు అవసరమైన సామాగ్రి, నీరు, మెడికల్ సపోర్ట్, ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## మోడల్ స్కూల్ పాఠశాలను సందర్శించిన శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా నేడు శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ పాఠశాలను సందర్శించారు. ఉదయం ప్రార్థన సమయం మొదలుకొని సాయంత్రం పాఠశాల సమయం ముగిసే వరకు పాఠశాలలోనే ఉండి ఆ పాఠశాలలలోని వివిధ రకాల ప్రయోగశాలలు, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలలోని పలు ప్రయోగశాలను సందర్శించి ప్రయోగ నిర్వహణ పద్దతులను తెలుసుకున్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్లో వివిధ సైన్స్ ప్రాజెక్టుల తయారు చేయడానికి కావలసిన పరికరాల గురించి తెలుసుకున్నారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రానికి సంబంధించిన ప్రయోగాశాలలను పరిశీలించి ప్రయోగాల నిర్వహణ విధాన్నాని తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్ ని సందర్శించి కంప్యూటర్ యొక్క విడి భాగాల గురించి, వివిధ సాఫ్ట్వేర్ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. డిజిటల్ ల్యాబ్ లో పాఠ్యాంశాలను దృశ్య మాధ్యమంలో తిలకించారు. స్పోర్ట్స్ గదిని పరిశీలించి వివిధ ఆటల పరికరాలు, ట్రోఫీలను పరిశీలించారు. ట్విన్నింగ్ కార్యక్రమం మంచి కార్యక్రమమని, ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో బడి మానకుండా ఉన్నత చదువులు చదివి గొప్ప స్థానాలు అలంకరించి దేశ సేవలో పాల్గొంటామని విద్యార్థులు పేర్కొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ మరియు వివిధ విషయాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోగాల గురించి చక్కగా వివరించారు. విద్యార్థులకు సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రవీందర్ రెడ్డి, జి.మోహన్ రాజు, వసంతపురం రాజు, కె. దామోదర్ బాబు, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : డీఈవో గోవిందరాజులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలను డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్,పదవ తరగతి విద్యార్థులను ప్రేరేపించి పరిక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుచనలు సలహాలు సూచించారు. జీవితంలో తమకంటు లక్ష్యం ఏర్పరచుకుని ,అందుకు పదవ తరగతి మొదటి అడుగు కాబట్టి ఆ దిశగా'మీరు కష్టపడి బాగా చదివితే మీకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. మీ చేతుల్లోనే మీ జీవితం ఉందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. వాటిని సాకారం చేసుకోవడమే లక్ష్యంతో చదివి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆనంతరం పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నిజాముద్దీన్,ఎండీఎం ఇంచార్జీ యాదయ్య శెట్టి,జీసీడీఓ నర్మద,ఎస్ఓ శాలిని సీఆర్పీ అమీన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వర్కూరు బీడీ రోడ్డుకు మరమ్మతులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వర్కూరు గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు మరమ్మతుల పనులను మాగనూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పూజ నిర్వహించి మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నిధుల నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు పై గ్రావెల్స్ వేసి మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు.. గతంలో ఈ రహదారి పూర్తిగా అధ్వానము గా మారడంతో వర్కూరు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగ వెంటనే స్పందించి 5 లక్షల రూపాయలు రోడ్డు మరమ్మతుల కోసం మంజూరు చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి రెడ్డి,, డాక్టర్ కృష్ణయ్య, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రాజు, ఉజ్జిల్లి కృష్ణయ్య,కొత్తపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757